క్లుప్తంగా

డొంకేశ్వర్ మండలంలో పెరిగిన ఓటర్ల సంఖ్య

డొంకేశ్వర్(ఆర్మూర్): ఇటీవల విడుదలైన ఓటర్ల తుది జాబితాను పరిశీలిస్తే డొంకేశ్వర్ మండలంలో ఓటర్ల సంఖ్య పెరిగింది. పాత ఓటర్లు 15,680 ఉండగా 599 మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారు. దీంతో మండల ఓటర్ల సంఖ్య మొత్తం 16,279కి చేరుకుంది. ఇందులో 7,518మంది పురుషులు, 8,760 మంది మహిళలు ఉన్నారు. నూతన ఓటర్ల జాబితాను అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో ప్రదర్శించారు.

యాదవులు రాజకీయంగా ఎదగాలి



నందిపేట్(ఆర్మూర్): యాదవ కులస్తులు రాజకీయంగా ఎదగాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారాం యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం యాదవుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొడ్డోళ్ల కిష్టన్న, ప్రధాన కార్యదర్శిగా దాసరి సాగర్, ఉపాధ్యక్షులుగా గొల్ల దేవేందర్, పోలాస రంజిత్, గౌరవ అధ్యక్షులుగా గుజ్జల రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా కొత్తూర గంగమల్లు, కోశాధికారిగా మధు, యువత అధ్యక్షులుగా గవ్వల విజయ్ ఎన్నికయ్యారు. జిల్లా యాదవ సంఘం కన్వీనర్ బాబురావు, బూస రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న, లింగారెడ్డి, మహిపాల్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



మాక్లూర్: మండలంలోని అడవి మామిడిపల్లి గ్రామంలో ఆదివారం పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ చింత మల్లారెడ్డి, ఎంపీపీ మాస్త ప్రభాకర్ అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు డీసీ గంగాధర్, హోతిలాల్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

'గడపగడపకు కాంగ్రెస్' ప్రచారం



వర్ని: మండలంలోని రాజిపేట, శంకోర గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు సురేష్‌బాబా, లీడర్ రోహిత్, గబ్బర్ సింగ్, శనిగరం కిషన్, శంషుద్దీన్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



బాల్కొండ: ముప్కాల్‌లో ఆదివారం మండల కేంద్రానికి చెందిన రజక సంఘ సభ్యులు బీజేపీలో చేరారు. వారికి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగారెడ్డి పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ పద్మ, గడ్డం సంతోష్‌రెడ్డి, ముస్కు నర్సయ్య, సంతోష్, భూమేశ్, నర్సయ్య, సాగర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



బాల్కొండ: మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ లావణ్య ఆదివారం శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బూస సునీత, నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీవో సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

యువకులకు హెల్మెట్ల పంపిణీ



కమ్మర్‌పల్లి: మండలంలోని హాసకొత్తూర్‌లో లెర్నింగ్ లైసెన్స్‌లు పొందిన యువకులకు మంత్రి ప్రశాంత్‌రెడ్డి అందించిన హెల్మెట్‌లను స్థానిక బీఆర్ఎస్ నేతలు ఆదివారం పంపిణీ చేశారు. నాయకులు తెడ్డు కిరీటీ, నోముల నరేందర్‌రెడ్డి, ఏనుగు రాజేశ్వర్, గోపి, పెద్ది కిరణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మళ్లీ ఆశీర్వదించండి

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



తల్వేద ఎత్తిపోతల పునర్జీవన పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నందిపేట్(ఆర్మూర్): ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించి బీఆర్ఎస్‌ను మళ్లీ ఆశీర్వదించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. నందిపేట మండలంలోని తల్వేద, వన్నెల్ కే ఎత్తిపోతల పథకాల పునరుజ్జీవన పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. నందిపేటలో గ్రంథాలయ భవనం పనులను ప్రారంభించారు. చింరాజ్‌పల్లి, తల్వేద గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాళ్లను ప్రారంభించారు. పనులను వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అగ్నివీర్‌కు ఎంపికైన వన్నెల్ కే గ్రామానికి చెందిన సలికంటి సాయికుమార్, ఉద్గిరి అజయ్‌ను సన్మానించారు. ఎంపీపీ వాకిడీ సంతోష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం యమున ముత్యం, సొసైటీ చైర్మన్‌లు మీసాల సుదర్శన్, కార్తీక్‌రెడ్డి, మోహన్‌రావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆర్మూర్: విద్యార్థులకు చదువుతో పాటు ఉన్నతమైన విలువలను నేర్పుతూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మహనీయులు ఉపాధ్యాయులు అని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పెర్కిట్‌లోగల ఎమ్మార్ గార్డెన్స్‌లో రాష్ట్ర పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపిక చేసిన 480 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జీజీ నడ్కుడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

డొంకేశ్వర్ మండలంలో..

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని జీజీ నడ్కుడ, గాదేపల్లి, చిన్నయానం గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించారు. ఈసందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వం వెచ్చించిన నిధుల వివరాలను తెలిపారు. అనంతరం 52 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు మధులిక రఘు, సుష్మిత శ్రీనివాస్, నక్కల భూమేశ్, డొంకేశ్వర్ సొసైటీ చైర్మన్ భరత్ రాజ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

రోడ్లపైనే ఆటోల పార్కింగ్!

- అతివేగంగా ఆటోవాలాల డ్రైవింగ్
- ఇబ్బందుల్లో ఆర్మూర్ వాసులు

ఆర్మూర్ టౌన్: పట్టణంలోని ఆటోవాలాలు తమ ఆటోలను రోడ్లపైనే అక్రమంగా పార్కింగ్ చేస్తున్నారు. అలాగే రోడ్లపైనే ఆటోలను నిలుపుతూ, ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. దీంతో ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఆటోవాలాలు మితిమీరిన వేగంతో నడపడంతో ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నారు. ఆర్మూర్ పట్టణంలో ఆటోవాలాలు ఒకరికొకరు పోటీపడి ఆటోలను నడుపుతూ ప్రయాణికులను ఎక్కించుకోవడానికి అతివేగంతో ఇష్టంవచ్చినట్లు నడుపుతుండటంతో ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు జంకుతున్నారు. అంతేగాక పలు ఆటోలకు నెంబర్ ప్లేట్ లేకుండానే దర్జాగా ఆటోలను నడుపుతూ ఉన్నారు. ఇంత జరుగుతున్న పోలీసులు పట్టించుకోవడం లేదు. అంతేగాక ఆటోవాలాలు నిబంధనలను అధిగమించి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఆర్మూర్‌లో వాహనాలు ఇష్టంవచ్చినట్లు రోడ్లపై పార్కింగ్ చేస్తున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో బుధవారం జరిగే సంత లోపల ఆటోలను తీసుకురావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. అధికారులు, పాలకులు స్పందించి ఆటోవాలాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



ఆర్మూర్‌లో రోడ్డుపై నిలిపిన ఆటోలు

నిబంధనలు పాటించాలి..

ఆటోడ్రైవర్లు రోడ్లపై ఇష్టం వచ్చినట్లు, అతివేగంతో ప్రయాణికుల భయపడే విధంగా నడుపుతున్నారు. దీంతో ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్నాం. ఆటో డ్రైవర్లు నింబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

–సుభాష్, ఆర్మూర్

చర్యలు తీసుకోవాలి..

పట్టణంలో ఆటోలను నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి. అర్హతలు ఉన్నవారే ఆటో నడిపేవిధంగా అధికారులు చూడాలి.

–శ్రావణ్, ఆర్మూర్

పీఎం, ఎంపీ చిత్రపటాలకు క్షీరాభిషేకం

బాల్కొండ/మాక్లూర్/వేల్పూర్: బాల్కొండ, ముప్కాల్, మాక్లూర్, వేల్పూర్ సహా పలు మండలాల్లో ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ, నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చిత్రపటాలకు బీజేపీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. పసుపు రైతుల అభీష్టం మేరకు కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడంపై వారు ఆనందం వ్యక్తం చేస్తూ, క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సాటాపూర్ గ్రామంలో.





వేల్పూర్‌లో పీఎం మోదీ, ఎంపీ అర్వింద్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నేతలు.. ముప్కాల్‌లో..



మాక్లూర్‌లో..

సంక్షిప్తం

ఆలూర్ గంగారెడ్డికి ఘన నివాళి



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో బీజేపీ నాయకుడు ఆలూర్ గంగారెడ్డికి బీజేపీ నాయకులు ఆదివారం ఘన నివాళులర్పించారు. గంగారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఆయన విగ్రహాన్ని బీజేపీ ఆర్మూర్ నియోజకవర్గ నాయకురాలు విజయభారతి ఆవిష్కరించారు. నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, గిరీష్, సుభాష్ పాల్గొన్నారు.

సీఎం కోలుకోవాలని పూజలు



మాక్లూర్: అనారోగ్యంతో బాధపడుతున్న సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయంలో సర్పంచ్ అశోక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు లక్ష్మీనారాయణ, తిరుమల నర్సాగౌడ్ పలువురు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై గల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఆలయ పరిసర ప్రాంతాల్లో ఊరేగింపు ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకం



ఆర్మూర్‌టౌన్: ప్రస్తుత సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో ఉపాధ్యాయుల బాధ్యత కీలకమని ఆల్ ఇండియా ఐడియల్ టీచర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ అన్నారు. ఆర్మూర్‌లోని ఉపాధ్యాయులకు ఏఐఐటీఏ ఆర్మూర్ యూనిట్ ద్వారా నేషన్‌వైడ్ క్యాంపెయిన్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు కూడా నైపుణ్యాలు, బోధనలో సాంకేతికతను ఉపయోగించడం అవసరమని, ఇది విద్యార్థుల అభివృద్ధితోపాటు సమాజంలో ఉపాధ్యాయుల ప్రతిష్టను పెంచుతుందన్నారు. ప్రతినిధులు ముహమ్మద్ ఇలియాస్ అహ్మద్, హస్నత్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ



రుద్రూర్: కోటగిరి మండలం ఎత్తొండ గ్రామంలో ఆదివారం కుర్మసంఘం లబ్ధిదారులకు వెటర్నరీశాఖ ఆధ్వర్యంలో గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ సాయిబాబా, ఎంపీటీసీ ఫరూక్, నాయకులు హన్మంతు, దేవయ్య పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు సన్మానం



నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన నలుగురు అభ్యర్థులు ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో ఉద్యోగాలు సాధించారు. దీంతో అజయ్, శ్వేతా, రాధిక, సోనీలను ఆదివారం సర్పంచ్ ద్యాగసరిన్ సన్మానించారు. ఉప సర్పంచ్ లక్ష్మన్, ఎంపీటీసీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.



రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కానిస్టేబుళ్లగా ఎంపికవడంతో ఆదివారం గ్రామంలోని రైతు వేదికలో సర్పంచ్ ఎఖార్‌పాష సన్మానం చేశారు. అలాగే కానిస్టేబుల్‌గా ఎంపికైన వీరన్నగుట్ట సర్పంచ్ రాజును సత్కరించారు. ఖలీంబేగ్, బైండ్లరాజులు, నీలా, రెంజల్ విండో చైర్మెన్‌లు ఇమాంబేగ్, మొయినొద్దిన్, ఎంపీటీసీలు హైమద్, అసద్‌బేగ్, బీఆర్ఎస్ నాయకులు నర్సయ్య, రాఘవేందర్, కిష్టయ్య, విజయ్‌నాయక్, బాబునాయక్, పూర్ణచందర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామశాల భవనానికి భూమిపూజ



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీలోగల హనుమాన్ వ్యాయామ శాల భవన నిర్మాణానికి కమిటీ ప్రతినిధులు ఆదివారం భూమిపూజ చేశారు. ప్రతినిధులు మాజీ కౌన్సిలర్ పెర్క స్వామి, రేకం దాసు, జ్ఞానేశ్వర్, కారం స్వామి, శ్రీనివాస్, కమలాకర్, స్వామి, వెంకటేశ్, ధర్మేందర్ తదితరులు ఉన్నారు.

సీఎస్ఐ చర్చిలో మెడికల్ సండే



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ సండే నిర్వహించారు. ఈసందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నర్సులు ప్రతిజ్ఞ చేశారు. అలాగే శక్కర్‌నగర్ కాలనీకి చెందిన యువకుడు అనంత్‌నాగ్ ప్రభురాజ్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికవడంతో ఆయనను సన్మానించారు. చర్చి కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లీకి సంబంధించిన పద్మశాలి సంఘం తర్ఫ్–16 సంఘం అధ్యక్షులుగా గడ్డం గంగాధర్, ప్రధానకార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా లింబాద్రి ఆదివారం ఎన్నికయ్యారు. సభ్యుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించి వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వంటా–వార్పుతో ఆశా వర్కర్ల నిరసన

కోటగిరి (రుద్రూర్): తమ సమస్యల పరిష్కారం కోసం ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె ఆదివారం 14వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా కోటగిరిలో ఆదివారం ఆశా కార్యకర్తలు వంటా–వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లను చర్చల ద్వారా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశా కార్యకర్తలు సుజాత, రమణి, రేష్మ, లతా, రుక్మిణి, స్వప్న, పంచశీల, కళావతి, నాగమణి, పోశవ్వ, కమల, సంగీత, శాంత, గంగామణి, శారద తదితరులు పాల్గొన్నారు.



కోటగిరిలో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు

అవినీతి లేని పాలన కాంగ్రెస్‌కే సాధ్యం

రెంజల్(బోధన్): అవినీతి లేని పాలన అందించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుందని పార్టీ నాయకుడు, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కందకుర్తి, నీలా గ్రామాల్లో ఆయన ఇంటింటికీ తిరుగుతూ పార్టీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నీలాలో విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటేనని పేర్కొన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ స్థానిక సమస్యల పరిష్కారానికి అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్‌పై విమర్శలకు పరిమితమయ్యారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 6గ్యారంటీలు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. డబ్బులను పంచి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ ఆలోచిస్తుందని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించి అధికారం అందించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక..

రెంజల్, తాడ్‌బిలోలి గ్రామాలకు చెందిన పలువురు యువకులు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నాయకులు తాహేర్‌బిన్ హందాన్, అంతరెడ్డి రాజరెడ్డి, నగేష్‌రెడ్డి, గడుగు గంగాధర్, సరాల రత్నాకర్, మొబిన్‌ఖాన్, సాయరెడ్డి, రాములు, జావీద్, గంగాక్రిష్ణ, ఎంఎల్ రాజు, సాయరెడ్డి, గయాసుద్దిన్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.



నీలాలో ప్రచారం చేస్తున్న సుదర్శన్‌రెడ్డి

కొమురంభీం విగ్రహావిష్కరణ



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో ఆదివాసి నాయకపోడు సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొమురంభీం విగ్రహాన్ని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివాసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు. విగ్రహదాత ఆర్టీసీ కండక్టర్ నరహరిని ఎమ్మెల్యే అభినందించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, అంజయ్య, రవి, సర్పంచ్ బండమీది జమున గంగాధర్, న్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం





కోనాపూర్‌లో బీఆర్ఎస్ నేతలకు తీర్మానప్రతిని అందజేస్తున్న కులసంఘ సభ్యులు.. వేల్పూర్‌లో..

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్‌లో పలు కుల సంఘాలు ఆదివారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. మున్నూరుకాపు, గంగపుత్ర, బూక్య తాండ సంఘాల సభ్యులు వేర్వేరుగా సమావేశమై వచ్చే ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డికి అండగా నిలవాలని నిర్ణయించారు. తీర్మాన ప్రతిని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రాజాగౌడ్‌కు అందజేశారు.

వేల్పూర్: మంత్రి ప్రశాంత్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా ఉంటామని మండల కేంద్రంలోని దేవాంగసంఘం సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆదివారం వారు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

బాసరకు భక్తుల పాదయాత్ర

రుద్రూర్: మండల కేంద్రానికి చెందిన పలువురు భక్తులు ఆదివారం కాలినడకన బాసర పుణ్య క్షేత్రానికి బయలు దేరారు. అంతకుముందు గ్రామంలోని శ్రీ నగరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వ్యాపారవేత్త బచ్చు రామ్ సేట్ ఆధ్వర్యంలో 23 మంది భక్తులు బాసర సరస్వతి దేవి ఆలయ సందర్శనకు వెళ్లారు. సోమవారం ఉదయం వారు బాసర చేరుకుంటారు.

ఘనంగా గ్రామ దేవతల పండగ

రుద్రూర్: మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం పెద్ద పోచమ్మ, గజ్జలవ్వ గ్రామ దేవతల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు బోనాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చి, అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం గ్రామదేవతలకు పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. వీడీసీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



బాసరకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులు



బొప్పాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

అభివృద్ధి పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని న్యావనంది గ్రామంలో బైపాస్ రోడ్డు, మహిళా సమాఖ్య భవనం నిర్మాణ పనులను ఎంపీపీ సంగీతరాజేందర్ ఆదివారం ప్రారంభించారు. సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ ఎంపీపీ రాజన్న, సర్పంచ్ శ్రీనివాస్, రైతుబంధు సమితి కన్వీనర్ రమేష్ రెడ్డి, సురేందర్‌రెడ్డి, వహీద్, రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే నారాయణపల్లె నుంచి మహిపాల్ తండా వరకు తారు రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ ప్రారంభించారు. సర్పంచ్ శ్రీనివాస్, రమేష్‌రెడ్డి, రాఘవరెడ్డి, గణేష్, నరేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి మండలంలో..

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక్, మైలారం, చల్లగారిగే గ్రామంలో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. వైస్ ఎంపీపీ కల్లెడ నవీన్ , బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ ,ఎంపీటీసీలు పెండ గంగాధర్, స్వామి పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ది ఎక్సార్సిస్ట్(ఇంగ్లీష్) - 11.25, 2.00, 7.35 ; మంత్ ఆఫ్ మధు (తెలుగు) 4.35 మామా మశ్చీంద్ర (తెలుగు) - 10.10
స్క్రీన్-2 –	మ్యాడ్(తెలుగు)-12.20, 6.40, 9.30 స్కంద (తెలుగు) - 3.10
స్క్రీన్-3 –	రూల్స్ రంజన్(తెలుగు) - 12.00, 6.40, 10.00 ; 800(తెలుగు) - 03.20
స్క్రీన్-4 –	మామా మశ్చీంద్ర (తెలుగు)- 11.40 ; జవాన్ (తెలుగు) 2.50 ; స్కంద - 6.15 ; చిన్నా (తెలుగు) 9.45